తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

## వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్ మహబూబాబాద్

శనివారం 4 ఏప్రిల్ 2026 | పేజీలు - 8






# కనుమరుగవుతున్న కాకతీయుల వారసత్వం

## భూమాఫియాకు బలైపోతున్న జలశయాలు

- కబ్జాకు గురవుతున్న ఉరుసు రంగసముద్రం చెరువు
- రక్షించాలని కోరుతున్న ప్రజలు

**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 03 (జనం సాక్షి) :** ఎనిమిది వందల ఏళ్ల క్రితం కాకతీయ రాజవంశం దక్కన్ పీఠభూమిని సస్యశ్యామలంగా మార్చడానికి సృష్టించిన అద్భుతమే 'గొలుసుకట్టు చెరువుల వ్యవస్థ'. ఆధునిక ఇంజనీర్లు సైతం ఆశ్చర్యపోయేలా వారు సుమారు 46,000 పైగా జలవనరులను నిర్మించారు. ఒక చెరువు అలుగు పారితే ఆ నీరు నేరుగా కింద ఉన్న మరో చెరువులోకి వెళ్లేలా వారు చేసిన ఈ శాస్త్రీయ నిర్మాణాలు నేటికీ తెలంగాణకు ప్రాణాధారం. కానీ, ఏ అధికార యంత్రాంగం అయితే ఈ ప్రపంచ స్థాయి వారసత్వాన్ని కాపాడాలో.. అదే యంత్రాంగం కళ్లెదుటే ఓ చారిత్రక కాకతీయ చెరువు భూమాఫియా చేతిలో నిలువునా ధ్వంసమవుతోంది. ఈ చారిత్రక, పర్యావరణ విధ్వంసానికి కేంద్ర బిందువు వరంగల్ లోని ఉర్సు చెరువు (రంగసముద్రం). కాకతీయుల కాలం నాటి ఈ అత్యంత కీలకమైన జలాశయాన్ని ఉద్దేశపూర్వకంగా ఎండబెట్టి, కబ్జా చేసి, ప్లాట్లుగా మారుస్తుంటే.. మిగతా 6లో..

# దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** తెలంగాణ ఆయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె. రవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్, 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, దొడ్డి కొమురయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆసనాల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బట్టి శ్యాంప్రసాద్ యాదవ్, బీసీ--ఎస్సీ ఉమ్మడి జిల్లా చైర్మన్ ప్రొఫెసర్ చిన్న మల్లయ్య, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ సన్యాసి శ్రీనివాస్, గొర్ల కాపరుల సంఘం అధ్యక్షుడు వేల్పుల రమేష్, కురుమ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంచు ప్రభాకర్, దొడ్డి కొమురయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ముధోల్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కు సన్మానం

ముధోల్, ఏప్రిల్ 03(జనం సాక్షి) నిర్మల్ జిల్లా ముధోల్ శాసనసభ్యులు పవర్ రామరావు పటేల్ ను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరి కావించినందుకు అయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ, ముధోల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, ముధోల్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను మెరుగు పరచడానికి కృషి చేస్తున్న మీకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలియజేశారు.

## ఆపదలో అండగా వాస్విక్ ఫౌండేషన్ అధినేత



**బచ్చన్నపేట ఏప్రిల్ 3 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామంలో జంగం రాజమ్మ మరణ వార్త తెలుసుకున్న వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ దశదిన కార్యక్రమానికై 5000 రూపాయలు కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి ద్వారా అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి శ్రీకాంత్.వార్డ్ మెంబర్లు చింతల భాస్కర్ ,గుడుగుల సతీష్, గడిపే ప్రమోద్, నిడిగొండ శ్రీమణి చంద్ర, తమ్మడి ఆంజనేయులు. శ్రీరాముల శ్రీధర్ తదితరులు ఉన్నారు

## పేదోడి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 3 ( జనం సాక్షి):** పేదోడి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.మండలంలోని జల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు మర్రి సురేష్ ఇల్లు పూర్తి చేసుకొని శుక్రవారం గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించారు తో ఆ కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదోడి కళని నేడు ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల పండుగ సంబరాలు జరుగుతున్నాయని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ రావు, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పడిదల నవీన్ రావు, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బండి రమేష్, కేతిడి రవీందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జల్లి గ్రామ అధ్యక్షులు బాదావత్ బాలు నాయక్, కుర్ర వెంకటేశ్వర్లు, బాదావత్ రాజు, కొర్ర శివ, జరుపుల ప్రవీణ్, కాట శ్రీనివాస్, బిట్ల శ్రీనివాస్, బోడ కిషన్, వీరస్వామి, అంబాల శ్రీనివాస్, ఇరుకల శ్రీనివాస్, అంబాల రవి, జక్క రవి, కొంకాల వీరభద్ర స్వామి, చీకటి రాజశేఖర్, పులి వీరస్వామి, కేతిడి రాంరెడ్డి, వల్లాజి మహేందర్, మెండె విజేందర్, రాధారాపు కృష్ణ, నాంపల్లి రవీందర్, జరుపుల స్వామి, బాబు పాషా, యాకుబ్ పాషా, షర్ఫుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట యోధుని జయంతి



**బచ్చన్నపేట ఏప్రిల్ 3 ( జనం సాక్షి):** ఉద్యమస్ఫూర్తి ప్రదాత, భూమి కోసం, భుక్తి కోసం రజాకార్ల వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం, నిజాం తొత్తులకు ఎదురొడ్డి పోరాడిన తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో గొల్ల కురుమ సంగం ఆదర్యంలో 99వ జాయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారు రవి. ఉప సర్పంచ్ చెట్కూరీ రాజు. కురుమ సంఘం అధ్యక్షులు కన్నె అశోక్. దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ మెంబర్లు శశిధర్ రెడ్డి. కిషన్. మహేష్.అయ్యాలం సోమయ్య.కన్నె ఐలయ్య. చంద్రయ్య. లింగం.కనకయ్య. బీరయ్య సిద్ధి లింగం. యాదగిరి. మహేష్. స్వామి.నరేష్.కృష్ణ. రమేష్. కర్రి స్వామి. విజయ్. రాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

### సబ్ రిజిస్టారర్‌ల అవినీతి బట్టబయలు

### ఏడాదికాలంగా లంచాల రూపంలో 42 లక్షల లావాదేవీలు




**వరంగల్ బ్యూరో , ఏప్రిల్ 03(జనం సాక్షి)**హనుమకొండ జిల్లా వరంగల్ (ఆర్.ఓ) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీలు భారీ అవినీతి వ్యవహారాన్ని వెలుగులోకి తెచ్చాయి. ఏప్రిల్ 2న నిర్వహించిన ఈ దాడుల్లో అనేక కీలక విషయాలు బయటపడ్డాయి.తనిఖీల సమయంలో కార్యాలయంలో అనుమతి లేకుండా తిష్టవేసిన 20 మంది దళారులు/డాక్యుమెంట్ రైటర్లను గుర్తించి పట్టుకున్నారు. వారి వద్ద నుండి లెక్కల్లో చూపని రూ.47,450 నగదు, అలాగే 70 రిజిస్ట్రేషన్‌కు సంబంధించినవి కాని పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.దళారుల మొబైల్ ఫోన్లను పరిశీలించగా, సబ్ రిజిస్ట్రార్ అధికారులు జమలాపురం రామనరసింహారావు (ఎస్ ఆర్ ఓ-1), దావులూరి ఆనంద్ (ఎస్ ఆర్ ఓ-2) లతో జరిగిన వాట్సాప్ చాట్‌లు వెలుగులోకి వచ్చాయి. వీటి ఆధారంగా గత ఏడాది కాలంలో ఫోన్‌పే ద్వారా దాదాపు రూ.42,03,125 (42లక్షలు) లంచాల రూపంలో లావాదేవీలు జరిగినట్లు అధికారులు గుర్తించారు.ఇంకా, కార్యాలయంలో 204 డెలివరీ చేయని రిజిస్టర్డ్ పత్రాలు అధికారుల వద్దే ఉండటం గమనార్హం. ఇది విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి ఉదాహరణగా అధికారులు పేర్కొన్నారు.ఇదే సమయంలో సబ్ రిజిస్ట్రార్ల నివాసాల్లో నిర్వహించిన సోదాల్లో రూ.24,61,540 నగదు, సుమారు 819.5 గ్రాముల బంగారం, 2.6 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా, కపిల్ చిట్స్‌లో రూ.30,10,000 విలువైన ఫిక్స్డ్ డిపాజిట్లు కూడా గుర్తించారు.తనిఖీల సందర్భంగా మరికొన్ని అక్రమాలు బయటపడినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించి, తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ప్రజలు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగుల నుండి లంచం డిమాండ్‌కు గురైతే, ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# ఈనెల 6న ముఖ్యమంత్రి బాసర పర్యటన

- ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



**బాసర, ఏప్రిల్ 03 (జనం సాక్షి)** ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కోరారు.శుక్రవారం బాసరలో జరిగిన సమావేశంలోఆయన మాట్లాడుతూ, ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. ఈ నెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరుగుతాయని, దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తాసిల్దార్ పవన్ చంద్ర, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి, బాసర సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్, అయ్యా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 'గంజాయి గస్తీ' పాన్ షాపుల్లో ఎస్సై శ్రీనివాస్ మెరుపు తనిఖీలు




**కుభీర్, ఏప్రిల్03: (జనం సాక్షి):** మండల కేంద్రమైన కుభీర్‌లో మాదకద్రవ్యాల నిర్మూలన ధ్యేయంగా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 'గంజాయి గస్తీ' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక పాన్ షాపులను ఎస్సై శ్రీనివాస్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తున్న గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. పాన్ షాపుల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా గంజాయి, నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, షాపుల లైసెన్స్‌లను రద్దు చేస్తామని స్పష్టం చేశారు.ప్రజలు, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని, ఎక్కడైనా గంజాయి విక్రయాలు జరుగు తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతా మని ఆయనహామీ ఇచ్చారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ ఆటపోటీలతో మానసిక ఉల్లాసం



**నెరడిగొండ ఏప్రిల్3(జనంసాక్షి):**క్రీడా పోటీలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయని వడూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అడెపు శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం రోజున బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశానుసారం మండలంలోని వడూర్ గ్రామంలో వడూర్ ప్రీమియం లిగ్ క్రికెట్ పోటీలను సర్పంచ్ అడేపు శ్రీకాంత్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల పోటీలు మానసిక ఉల్లాసని కలిగిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎరడ్ల మమత చంద్రశేఖర్ నాయకులు అదుముళ్ళ భూషణ్ మాజీ ఉప సర్పంచ్ ఫాయాజ్ అస్మాత్ మాజీ దర్భ తండా సర్పంచ్ సుశీల్ అదుముల్ల రాములు పాల శంకర్ పండరి ఉషాన్నా స్వామి మోహన్ దేవుసింగు శంకర్ సతీష్ హరీష్ కిశోర్ ప్రశాంత అజీమ్ నర్సయ్య యువకులు గ్రామస్తులు ఉన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది

## కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్

## 42వ డివిజన్ గ్రామ సభ



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 03 ( జనం సాక్షి)** తెలంగాణ లోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఒక వైపు అభివృద్ధి మరొకవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. శుక్రవారం రోజున 42 వడివిజన్ రంగశాయిపేట లోని మహంకాళి గుడి ఆవరణలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అధ్యక్షతన వార్డు (గ్రామ) సభ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ మన డివిజన్లో ఇప్పటివరకు 166 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించడం జరిగినదని, ఇంకా కూడా మంజూరు అయ్యేటివి ఉన్నాయని, అంతేకాకుండా 1304 మంది వృద్ధులు, వితంతు, వికలాంగుల పెన్షన్లను అప్రూవల్ చేయించి పెట్టామని త్వరలోనే ప్రభుత్వం వాటిని మంజూరు చేస్తుందని అన్నారు. రాష్ట అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ మురళీధర్ రావు, మేయర్ గుండు సుధారాణి ల సహకారంతో అభివృద్ధి విషయంలో డివిజన్లో జిఓ రోడ్లు, డ్రైనేజీలు దాదాపు పూర్తి చేయించడం జరిగినదని తెలిపారు. మంత్రి గారి సహకారంతో మిగిలిపోయిన పనులను పూర్తి స్థాయిలో మంజూరు చేయిస్తామని అన్నారు. ఈ వార్డు సభలో డివిజన్ అధికారి మధు, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దామెరకొండ కర్ణాకర్, మజ్జిగ తిరుమల్, కందగట్ల హరిత, స్థానిక పెద్దలు ముత్తినేని రామమూర్తి, బోలుగొద్దు అనిల్, పాలకుర్తి సుమన్, అవునూరి కుమార్, విలాసాగరం శ్రీనివాస్, కర్ర కుమార్, జింక రమేష్, పాల రంజిత్, సయ్యద్ బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, వనం వేణు, బండ్ల ప్రవీణ్, కంచ మల్లయ్య, మునుకుట్ల విజయ, చిట్ల హేమలత, కానుగంటి పద్మ, అంబటి రమ, శానిటరీ జవాన్లు అశోక్, ప్రణీత్ లతో పాటు మెప్మా కు చెందిన ఆర్పిలు, ఓ బి లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా ఉద్యోగులు, విద్యుత్ సిబ్బంది మరియు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# పార్లమెంటు సాక్షిగా అమిత్ షా పచ్చి అబద్ధాలు



**లొంగిపోయిన మావోయిస్టులపై ప్రభుత్వ నిర్బంధం**

**మాజీ మావోయిస్టులు బూర్జువా పార్టీలతో కలవద్దు**

**సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ**

**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 3 (జనం సాక్షి)** :భారత దేశానికి నష్టం కలిగిస్తున్న అమెరికా యుద్ధోన్మాదంపై ప్రధాని నరేంద్రమోడీ మౌనం వీడాలని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యుద్ధ కాంక్షతో అనేక దేశాలు ప్రభావితం అవుతున్నాయని, ఇంధన సరఫరాలో ఇక్కట్లతో పాటు భారతదేశంలోని రైతుల ఉత్పత్తులు, పండ్లు, కూరగాయలు, బియ్యం తదితర వస్తువుల ఎగుమతి నిలిచిపోయిందని అన్నారు. యుద్ధం ప్రభావంతో దేశంలో అన్ని రకాల ధరలు పెరిగిపోతున్నాయని, ప్రజల ఇక్కట్లను తొలగించి భారత దేశ ఔన్నత్యాన్ని కాపాడేందుకు, ట్రంప్ దుర్మార్గాన్ని ఆపేందుకు మోడీ మౌనం వీడాలని అన్నారు. ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా అబద్ధాలు వల్లే వేశారని, కమ్యూనిస్టులు, మావోయిస్టుల పట్ల తన అక్కసును వెల్లగక్కారని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో సీపీఐ పాల్గొని అనేక త్యాగాలు చేసిందని, ఆనాడు బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనలేదని అన్నారు. నక్సలైట్ ఉద్యమం నుండి విడిపడి బయటికి వచ్చిన గద్దర్ ను అమిత్ షా నక్సలైట్ అన్నారని, మరి అదే గద్దర్ చనిపోతే ప్రధాని మోడీ సంతాపం ఎందుకు వ్యక్తం చేశారని నారాయణ ప్రశ్నించారు. గద్దర్ చనిపోతే సంతాపం తెలిపి నందుకు ప్రధాని మోడీని దమ్ముంటే అరెస్టు చేస్తారా అని, లేదా అసత్యాలు పలికిన అమిత్ షా పై కేసు పెడతారా అని ప్రశ్నించారు. హత్యానేరం మోపబడిన అమిత్ షా 12 మందిని చంపించి నిర్దోషినిగా ప్రకటించుకున్న చరిత్ర ఉందన్నారు. నక్సలైట్లను జన జీవన స్రవంతిలో కలవాలని మొదట కోరింది తామేనని, ఆపరేషన్ కగార్ నిలిపివేసి ఇరు వర్గాలు కాల్పుల విరమణ పాటించాలని తామే సూచించామని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి,సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, ఎన్ ఎ స్టాలిన్, మునిగాల బిక్షపతి, ఎదునూరి వెంకట్రాజం, నేదునూరి రాజమౌళి, యెశబోయిన శ్రీనివాస్, కొట్టేపాక రవి, బత్తిని సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**తిమ్మరాయిని పహాడ్ లో శిలువను మోసిన క్రిస్టియన్లు**

**చెన్నారావుపేట, ఏప్రిల్ 3 ( జనం సాక్షి):** గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. భస్మ బుధవారం నుండి రోజులపాటు ఉపవాసం ఉండి శుభ శుక్రవారం రోజున శిలువ ధ్యానం అనంతరం ఉపవాసమును నిమ్మరసంతో విరమిస్తారు. ఈ సందర్భంగా జరిగిన ప్రార్థనలో తిమ్మరాయిని పహాడ్ పునీత రాయప్ప చర్చి ఫాదర్ తుమ్మ యాగారెడ్డి మాట్లాడారు. ఏసుక్రీస్తు శిలువలో మానవాళి రక్షణ కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశాడన్నారు. ఆయన చిందించిన రక్తం ద్వారానే మానవాళికి పాపం నుండి విముక్తి లభించిం దన్నారు. తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో క్రిస్టియన్లు శిలువను మోస్తూ గ్రామంలోని వీధుల గుండా తిరిగారు. అనంతరం చర్చి ఆవరణలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దీంతో గ్రామంలో పండుగ సందడి వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో గుడి పెద్దలు, క్రిస్టియన్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు: రైతులు సద్వినియోగం చేసుకోవాలని డా. విశ్వజిత్ పిలుపు



**కుబీర్, ఏప్రిల్,03, (జనంసాక్షి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 'జాతీయ పశు వ్యాధి నివారణ కార్యక్రమం'లో భాగంగా శుక్రవారం కుబీర్ మండల కేంద్రంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుబీర్ పశు వైద్యశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెల్లజాతి, నల్లజాతి పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారి డా. విశ్వజిత్ మాట్లాడుతూ.. పశువులకు ప్రాణాంతకమైన గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలు వేయించడం ఎంతో అవసరమని తెలిపారు. మూడు నెలల వయస్సు పైబడిన పెయ్య దూడలు, పాడి పశువులు, గర్భం దాల్చిన పశువులకు కూడా ఈ టీకాలు సురక్షితమని, రైతులందరూ ఎటువంటి భయం లేకుండా తమ పశువులకు టీకాలు వేయించాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఈ ఉచిత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందుర్ సాయినాథ్, ఆత్మ చైర్మన్ సిద్ధంవార్ వివేకానంద, ఏఎంసీ చైర్మన్ కళ్యాణ్ పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. వీరితో పాటు పశువైద్య సిబ్బంది పోశెట్టి, పుప్పాల అవినాష్, మీరసే శంకర్, వివేక్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన అగ్రికల్చర్ ఆఫీసర్



**చింతలమానేపల్లి ఏప్రిల్ 3 (జనం సాక్షి)** మండల కేంద్రంలోని డబ్బా గ్రామంలో శుక్రవారం రోజున ఫెర్టిలైజర్ షాపులను తనిఖీలు నిర్వహించిన చింతలమానేపెల్లి అగ్రికల్చర్ అధికారిని కార్తి ఇషా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిషేధించబడిన ప్యారకుట్ గడ్డి మందును ఎవరు కూడా అమ్మకూ డదని తెలిపారు నిషేధిత గడ్డి మందును చట్టానికి విరుద్ధంగా ఎవరైనా తన షాపులలో ఉంచి అమ్మినచో వారిపై కఠిన చర్యలు తీసుకొని వారి షాపును సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు షాపులకు వచ్చే యూరియా కానివ్వండి డీఏపీ కానివ్వండి ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువగా అమ్మకూడదని సూచించారు అందరు డీలర్స్ స్టాక్ రిజిస్టర్స్ బిల్ బుక్స్ సర్టిఫైడ్ చేయించుకొని ఎప్పటికప్పుడు బిల్లులు సక్రమంగా వ్రాయాలని చూయించారు

# చిన్ననాటి స్నేహితురాలికి చేయూత

## రూ. 25 వేల 500 ఆర్థిక సహాయం అందజేత



**చెన్నారావుపేట, ఏప్రిల్ 3 ( జనం సాక్షి):** చెన్నారావుపేట గ్రామానికి చెందిన కోరె రజిత భర్త శ్రీనివాస్ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక గత కొద్దిరోజుల క్రితం ఆత్మహత్య చేసుకుని చనిపో యాడు. ఈ విషయం తెలుసుకున్న తన చిన్ననాటి స్నేహితులు 2006 - 2007 పదవ తరగతి చదివిన మిత్రబృందం అందరూ తమ తమ వంతుగా అందరూ కలిసి రూ.25 వేల 500 రూపాయలను శుక్రవారం ఆర్థిక సహాయంగా తన మిత్రురాలికి అందించారు. రజిత కు ఇద్దరు పిల్లలు ఒక కుమారుడు, ఒక కుమార్తె కుమార్తె పదవ తరగతి పూర్తికాగా పై చదువుల నిమిత్తం మిత్ర బృందం ఆదుకుంటామని చెప్పి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు మాదాసి రమేష్, సింగారపు సునీల్, మంద విక్రం, నాగరాజు, షేక్ ఇమామ్, గొట్టె రాజేందర్, దామోదర చారి, రజిని, రజిత, నాగవేణి, రమ, తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే ప్రార్ధనలు



**ఆత్మకూర్, ఏప్రిల్ 3 (జనం సాక్షి):** మండల కేంద్రం పరిధిలోని సెయింట్ థెరిస్సా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రాంగణంలో ఏసుక్రీస్తు త్యాగాన్ని స్మరిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు ఫాదర్ అల్లం ఇన్న రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు..సత్యం, త్యాగం, ప్రేమకు ప్రతీకగా ఈ రోజును అభివర్ణిస్తూ, మానవాళికి సందేశాలు అందించారు. క్రైస్తవ సోదరులు చర్చిలో ఉపవాస ప్రార్థనలు, ఆరాధనలు, "ఏడు మాటల" ధ్యానం వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.విశిష్టత: ఏసుక్రీస్తు మానవాళి పాప పరిహారార్థం సిలువ వేయబడిన రోజును,ఈ త్యాగనిరతిని స్మరించుకుంటూ ఈ రోజును జరుపుకుంటారు.గుడ్ ఫ్రైడే క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన రోజు. ఈ రోజున యేసుక్రీస్తు శిలువపై మరణించారని విశ్వసిస్తారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 03 న గుడ్ ఫ్రైడే జరుపుకుంటున్నాం అయితే, యేసును శిలువ వేసిన ఈ రోజును "గుడ్" అని ఎందుకు పిలుస్తారని చాలా మంది ఆలోచిస్తారు. శిలువపై మరణం బాధాకరమైన సంఘటన కదా, అని ఫాదర్ ప్రార్ధనలో వివరించారు.

ఈ ప్రార్ధనలో సిస్టర్స్, టిస్సీ , సంఘ పెద్దలు అనిల్,శ్రీనివాస్, రవి, కిషన్,శ్రీనివాస్, పద్మ, కోమల,పద్మారావు, యువతీ ,యువకులు ఆశిష్,సుశిత్,శ్రవణ్, వంశీ, నిఖిత,రజిత, పెంబర్తి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిండుకుండలా పాకాల చెరువు

## వరి పంటలకు సాగునీరు కరువు



**ఖానాపురం, ఏప్రిల్ 3 (జనం సాక్షి):** ఖానాపురం మండలం కొత్తూరు గ్రామం తుంగ బంధం ఆయకట్టు అన్నదాతలకు పాకాల సాగునీరు అందకపోవడంతో వరి పండిస్తున్న రైతు లు విలవిలలాడుతున్నారు. సమీపంలోనే పాకాల సరస్సు ఉన్నప్పటికీ ఆయకట్టు రైతుల వరి పంటలకు నీరు అందకపోవడంతో వరి పండిస్తున్న అన్నదాతలు అష్ట కష్టాలు పడుతున్నారు. కొత్తూరు గ్రామ సమీపంలోని లంబాడి లచ్చుమ్మ గుడి వరకు ఐబి అధికారులు, ప్రజా ప్రతినిధులు యాసంగి తైవంది ఖరారు చేసారు పాకాల చెరువులో నీళ్ల నిలువ ఉన్నప్పటికీ తుంగబంధం కాలువలో చుక్క నీళ్లు సుమారు పది రోజుల నుండి రాకపోవడంతో వేసిన వరి పంట పొట్ట దశలో నీళ్లు రాకపోవడంతో పొలాలు నెర్రలు పారి సాగునీరు అందకపోవడంతో చేతికి వచ్చిన పంట దక్కకుండా పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత ఐబీ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇట్టి విషయంపై తక్షణమే చొరవ తీసుకుని తుంగబంధం చివరి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని సాగునీటిని అందించాలని కోరారు . ఈ వేసవిని దృష్టిలో పెట్టుకొని సంబంధిత శాఖ అధికారులు తక్షణమే అన్నదాతల కండగా ఉండేందుకు సాగునీరు విడుదల చేయాలని ఆయకట్టు రైతు రమేష్ ప్రభుత్వ అధికారులను ప్రజా ప్రతినిధులను విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు



**మహదేవపూర్: ఏప్రిల్( జనంసాక్షి).** రాపల్లి కోట గ్రామ సర్పంచ్ కల్ల గట్ట య్య. ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కళ్ల గట్టయ్య. సీనియర్ జర్నలిస్టు కాత్రేవుల లచ్చన్న. అఖిలభారత యాదవ సంఘం సభ్యులు మాట్లాడుతూ. భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ ప్రత్యేక సంస్థానముగా ఉన్న రోజుల్లో నిజము నిరంకుశ పాలనకు దేశుముఖ్ . భూస్వాముల దౌర్జన్యాలకు దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన సాయిధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి అమరుడైనడని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కళ్లగడ్డయ్య .వార్డు సభ్యులు బట్టి శ్రీశైలం బట్టి దేవక్క .శ్రీనివాస్ యాదవ్ సంఘం కమిటీ సభ్యులు అనుముల రవీందర్ కాత్రేవుల దేవేందర్ మల ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# చెరువుల పునరుద్ధరీకరణకు ప్రత్యేక కార్యాచరణ



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 3 (జనంసాక్షి):**నగరం లో చెరువుల పునరుద్ధరీకరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం లో భాగం గా వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధి లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భం గా మంత్రి కొండా సరేఖ మాట్లాడుతూ పట్టణాల్లో చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అమృత్ 2.0.పథకం లో చెరువుల పునరుద్ధరీకరణ లో భాగం గా రూ.6 కోట్ల వ్యయం తో నగర పరిధిలోని చిన్న వడ్డేపల్లి చెరువు. ఉర్సు రంగసముద్రం చెరువులలో పునర్జీవన, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని,చెరువుల అభివృద్ధి ద్వారా భూగర్భ జలాల పెరుగుదలతో పాటు పర్యావరణ పరిరక్షణ, నగర సౌందర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం లో భాగం గా అట్టి పనులను చేపట్టి జలాశయాలను శుభ్రం చేసి ట్యాంక్ బండ్ తరహాలో తీర్చి దిద్దడం జరుగుతుందని అన్నారు. ఉర్సు రంగ సముద్రం చెరువు వద్ద నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, ఈ చెరువుతో పాటు దేశాయి పేట చెరువు కు నిధులు మంజూరు చేయడం జరిగిందని సాధ్యమైనంత త్వరలో అట్టి పనులను పూర్తి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. వివిధ రకాల అభివృద్ధి పనులకు ఇప్పటికే నిధులు మంజూరు ఇవ్వడం జరిగిందని కొన్ని పురోగతి లో కొనసాగుతున్నాయని, కొన్ని పనులకు శంకుస్థాపన చేయాల్సి ఉందని అన్నారు. వివిధ డివిజన్ లలో పనులు పురోగతి దశలో కొనసాగుతున్నాయని వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టాలని ప్రజల నుండి విజ్ఞప్తులు రాక ముందే అట్టి పనుల జాబితాను ముందస్తుగా సేకరించుకొని మేయర్ కమిషనర్ కలెక్టర్ ల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 5 గ్యారంటీలను తీసుకోవడం జరిగిందని, ఇంటర్మీడియట్ స్థాయి పిల్లలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం అలాగే సి ఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని చేపట్టడం ప్రజలకు రూ. 5 లక్షల ఉచిత జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని టెక్స్ టైల్ పార్క్ ఈ ప్రాంతంలో ఉండడం వల్ల ఇందుకోసం ఈ ప్రాంత మహిళలకు కుట్టు మిషన్ లో శిక్షణను అందజేయడం జరుగుతుందని, టెక్స్ టైల్ పార్కులో రాబోయే కొత్త కంపెనీలలో మహిళలకు కుట్టు మిషన్ యందు శిక్షణ పొందిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఇందుకోసం వారికి శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సూచించడం జరిగిందని అన్నారు. అధునాతన సాంకేతిక తో పనిచేసే కుట్టు మిషన్ల పై శిక్షణను అందజేయడం వల్ల ఈ శిక్షణ వారికి భవిష్యత్తులో ఆదాయ వనరుగా మారుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, చెరువుల పునరుద్ధరణతో నగరంలో పర్యావరణ సమతుల్యత కాపాడబడటమే కాకుండా ప్రజలకు శుభ్రమైనవాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ పనులు నగరాభివృద్ధికి దోహదపడతాయని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం లో నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ హన్మకొండ జిల్లాల కలెక్టర్ లు డా.సత్య శారద, చాహత్ బాజ్ పాయ్ కార్పొరేటర్ లు సురేష్ జోషి మరుపల్ల రవి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ల పంపిణీలో అర్హులకు మొండి చెయ్యి

## ఎంపిక జాబితాను విస్మరించిన అధికారులు



**ఖానాపురం, ఏప్రిల్ 3 (జనంసాక్షి):**ముస్లిం మైనారిటీ సోదరిమనులకు కుట్టు మిషన్ పంపిణి విషయం లో నిబంధనలకు వ్యతిరేకంగా మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని టఆర్ఎస్ మైనార్టీ సెల్ ఖానాపురం మండల అధ్యక్షులు మహ్మద్అజార్ విమర్శించారు. శుక్రవారం ఖానాపురం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం పెద్ది సుదర్శనరెడ్డి పేద మైనారిటీ మహిళలకు ఇట్టి కుట్టు మిషన్లు అర్హులైన నిరుపేద మైనార్టీలకు అధికారులచే ఎంక్వయిరీ చేసి లబ్ధిదారుల జాబితాను గత ప్రభుత్వ ఆయాంలోనే తీసుకొని వచ్చిన ఇట్టి మిషిన్లు అప్పుడు ఎలక్షన్ కోడ్ ఉండడం వలన ప్రస్తుత ప్రభుత్వ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గత లబ్ధిదారుల లిస్టును పూర్తిగా విస్మరించి నర్సంపేట కాన్సెన్సీ లో కేవలం వారి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తల కుటుంబాలకు ఎలాంటి ఎంక్వయిరీ లేకుండా వీరు అర్హుల అనర్హులా చూడకుండా గత ప్రభుత్వం తీసుకువచ్చిన కుట్టు మిషన్లు ఏకధాటిగా వారి పార్టీకి సంబంధించిన వాళ్లకు మాత్రమే ఇవ్వడం సరి అయినది కాదన్నారు. గతంలో అర్హుల జాబితాను రూపొందించి వాటిని విస్మరించడం శోచనీయమని ఆయన విమర్శించారు. ముస్లింల పట్ల చిత్తశుద్ధి లేకుండా జరిగిన నష్టాన్ని ఖానాపురం మండలం మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ బి ఆర్ స్ మహమ్మద్ అజార్ మండల టిఆర్ఎస్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా మైనార్టీ సెల్ పూర్తి కమిటీ ఇట్టి ప్రభుత్వ పద్దతిని తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గస్థాయి అధికారులు వెంటనే నిరుపేద మైనార్టీ మహిళలకు గత ప్రభుత్వం ఇచ్చిన లిస్టులో డిలీట్ అయిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ జరపాలని బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ శాఖ డిమాండ్ చేసారు.

# కోణంపేట రోడ్డుకు మరమ్మత్తులు చేయండి

**నెన్నెల, ఏప్రిల్ 3, (జనంసాక్షి)**మండలంలోని కోణంపేట రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని మండల బీజేపీ అధ్యక్షుడు అంగలి శేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండలంలోని కోణంపేట గ్రామాన్ని సందర్శించి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోణంపేట గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుకు మరమ్మత్తు గురించి పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోణంపేట రోడ్డు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని అన్నారు. విద్యార్థులు, రైతులు, ప్రజలు రాకపోకలు చేయడానికి ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కోణంపేట రోడ్డును తక్షణమే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఒక నెలలో రోడ్డు వేస్తామనని హామీ ఇచ్చి మరిచిపోయారని గుర్తు చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఎమ్మెల్యే కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ మాజీ మండల అధ్యక్షులు శైలందర్ సింగ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నల్ల రాజేందర్, మహేష్, మెండే రాల్లి రాజయ్య, నరేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చైర్మెన్ వైస్ చైర్మన్ ఎన్నికపై సర్వత్ర ఉత్కంఠ :పోలీసుల బారీ బందోబస్తు

## క్యాతనపల్లిలో 163 సెక్షన్ అమలు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్03(జనంసాక్షి):**క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికల నేపథ్యంలో సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. ఫిబ్రవరి 16, 17 తేదీలలో జరగాల్సిన ఎన్నిక రెండు సార్లు వాయిదా పడ్డా విషయం తెలిసిందే. దీనిలో భాగంగానే హైకోర్టు నాలుగు వారాలలో ఎన్నిక నిర్వహించాలని సంబంధత అధికారులను ఆదేశాం దించింది. దీంతో ఎన్నికల కమిషన్ నేడు ఎన్నిక నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడంతో ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. గతంలో కౌన్సిల్ హాల్ లో జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకొని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య పకడ్బందీగా ఏర్పాట్లు చేసి ఎప్పటికపుడు పర్యవేక్షించారు. ఎన్నికల కార్యాలయానికి 100 మీటర్లు దూరంలో ఆంక్షలు విధించారు. ఎన్నిక సమయంలో కౌన్సిలర్లు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని అధికారులు కోరారు. ఏడుగురు కాంగ్రెస్, ఒకరు ఇండిపెండెంట్ అందుబాటులో ఉండగా బిఆర్ఎస్ సిపిఐ కూటమి




14 మంది కౌన్సిలర్లు ఇప్పటికీ క్యాంప్ లోనే ఉన్నట్లు సమాచారం. ఈసారైన ఎన్నిక జరిగి పాలకవర్గంతో పెండింగ్ లో ఉన్న మున్సిపల్ అభివృద్ధి పనులు జరుగుతాయా లేదా మరోసారి ఎన్నిక వాయిదా పడుతుందా అని పురప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బారి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పట్టణంలో 163 సెక్షన్ అమలు చేశారు.

## జేత్వాన్ బుద్ధ విహార్‌లో చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03(జనంసాక్షి ):** వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో శుక్రవారం చత్రపతి శివాజీ మహారాజ్ 346వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం త్రి సరణ్ పంచశీల ,బుద్ధా వందన ఆలపించారు. ఈ సందర్భంగా కుల మతాలకు అతీతంగా చత్రపతి కొనసాగించిన పరిపాలన, బ్రిటిష్ వారి నుండి భారతేశానికి పట్టిన బానిస సంఖ్యల విముక్తి కోసం చత్రపతి శివాజీ మహారాజ్ పోరాడిన పోరాటాన్ని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, భారతీయ బౌద్ధ మహా సభ వాంకిడి మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి,ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, అంబెడ్కర్ సంఘం ఉపాధ్యక్షులు దుర్గం సునీల్ కుమార్, దుర్గం దొందుజి శ్యామ్ రావు, కార్యదర్శి ప్రతాప్ రాంటేంకే, మొట మహర్లు శ్యామ్ రావు లహుకి దుర్గే, రాజేశ్వర్ ఉప్రె,బౌద్ధ ఉపాసకులు పాండుజి,నాయకులు బలవంత,ప్రకాష్,సమత సైనిక దళ్ యువకులు స్వాగత్,ప్రశాంత్,తిరుపతి,సురేష్, ప్రవీణ్,పలక్రావు, ప్రసాద్ వేకటి లు పాల్గొన్నారు.

# ఘనంగా సన్మానం



**తాండూర్, ఏప్రిల్ 03( జనం సాక్షి)**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన సందర్భంగా మంచిర్యాల ఎమ్మెన్నార్ గార్డెన్స్ లో ముఖ్య అతిథిగా వచ్చిన పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో ఉపాధ్యక్షులుగా నియామక పత్రం తీసుకున్న సూరం రవీందర్ రెడ్డి నీ సన్మానించడం జరిగింది,ఈ సన్మానించిన వారిలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ బాబు మరియు బెల్లంపల్లి కౌన్సిలర్స్ మరియు వేమనపల్లి మాజీ జెడ్పిటిసి సంతోష్ కుమార్ తాండూరు మండల సర్పంచులు ఉప సర్పంచ్లు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిసి రోడ్డును ప్రారంభించిన నూతన సర్పంచ్



**చెన్నూర్ ఏప్రిల్ 3 (జనం సాక్షి )** చెన్నూరు మండలం ముత్తారావు పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జిట్ట రాజేష్ ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ 15 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను శుక్రవారం రోజున టెంకాయ కొట్టి ప్రారంభించినారు . గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజార్టీ నన్ను గెలిపించినందుకు,మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో పదిహేను లక్షల ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ నిధులతో సీసీ రోడ్ మంజూరు చేయించినందుకు మంత్రి వివేక్ వెంకటస్వామి కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంతోషం మహేష్ రెడ్డి , వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**తొర్రూరు, ఏప్రిల్ 3 ( జనం సాక్షి):** తొర్రూరు పట్టణంలోని పలు చర్చిల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపు కున్నారు. క్రీస్తును స్తుతిస్తూ సామూహిక ప్రార్ధనలు చేశారు. ప్రభువు మానవాళికి ఇచ్చిన సందేశాన్ని పాస్టర్లు చదివి వినిపించారు. యేసు ప్రభువు అనుభవించిన 14 స్థితులను ప్రతిబింబిస్తూ ప్రతి స్థానం వద్ద ప్రత్యేక ప్రార్థనలు, బైబిల్ వచన పఠనం, ధ్యాన సందేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కన్యస్త్రీలు, మత విశ్వాసులు, యువత,మహిళా సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత గంభీరంగా తీర్చిదిద్దారు.

## ఖానాపూర్‌లో గాంజా గస్తీ




**ఖానాపూర్ ఏప్రిల్ 03 (జనం సాక్షి)** పట్టణంలోని వ్యాపార సముదాయాలలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం తనిఖీల సందర్భంగా ఎస్సై రాహుల్ గైక్వాడ్ మాట్లాడారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు గాంజా గస్తీ కార్యక్రమంలో భాగంగా తనిఖీలు చేపట్టామన్నారు. గుట్కా తదితర నిషేధిత వస్తువులు విక్రయించకూడదని వ్యాపారస్తులతో పాటు పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**తొర్రూరు, ఏప్రిల్ 3 ( జనం సాక్షి):**తొర్రూరు వంటి ప్రాంతాలలో అందుబాటులో ఉన్న కార్పొరేట్ తో పాటు,నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ లు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని చింతలపల్లి రోడ్డులోని నూతనంగా శ్రీ సూర్య ఆర్థోపెడిక్ అండ్ జనరల్ హాస్పిటల్ ను వైద్యులు డాక్టర్ కె.సంతోష్,డాక్టర్ ఎ.అశ్విత తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ కేంద్రంలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, తొర్రూరు డివిజన్ లోని వివిధ మండలాల చుట్టూ పరిసరాల ప్రాంత ప్రజలు సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లకుండా అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలను సద్వినియం చేసుకోవాలని కోరారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా ఈ హాస్పిటల్ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇరెంట్టి సాయిక్రిష్ణ,1,10వ వార్డు కౌన్సిలర్లు బుసాని జయమ్మ ఉప్పలయ్య,ముద్దసాని సురేష్,కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి,తాల్లపల్లి బిక్షం గౌడ్, తూర్పాటి రాంబాబు,సట్ల చంటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నర్సంపేట ఏప్రిల్ 3 ( జనం సాక్షి)**ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం నర్సంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, శుభ్రత, రోగుల సౌకర్యాలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు.ఆసుపత్రిలో శుభ్రతను కచ్చితంగా పాటించాలనీ, రోగులకు సమయానికి మెరుగైన వైద్య సేవలు అందించాలనీ సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆర్డీవో ఉమారాణి, ఆసుపత్రి పర్యవేక్షకులు కిషన్ నాయక్, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య త్యాగాలు చిరస్మరణీయం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య త్యాగాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథిలుగా హాజరై దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ దొడ్డి చూపి న ధైర్యం, అంకిత భావం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం పోరాడిన మహనీయుల మార్గంలోనే మనదరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం బిసి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు దొడ్డి కొమురయ్య సేవలను స్మరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, సహాయ వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి క్రాంతి కిరణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, యాదవ సంఘ జిల్లా అధ్యక్షులు మేకల సంపత్, సదానందం, సతీష్, యాదవ, కురుమ సంఘ నాయకులు పాల్గొన్నారు



జనంసాక్షి

# కనుమరుగవుతున్న కాకతీయుల వారసత్వం



దాని కోసం పెట్టిన రూ. 15 కోట్ల ప్రభుత్వ ప్రాజెక్టు అక్షరాలా నీళ్లపాలవుతోంది.

కాకతీయుల దార్శనికత వర్సెస్ నేటి అత్యాశ శతాబ్దాల క్రితం నగర అవసరాల కోసం, భూగర్భ జలాల పెంపు కోసం కాకతీయ ఇంజనీర్లు ఉర్సు చెరువును ఎంతో దూరదృష్టితో నిర్మించారు. ప్రభుత్వ అధికారిక 'భూభారతి' రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 304 కింద ఈ చెరువు పూర్తి స్థాయి నీటి మట్టం (ఎఫ్ టి ఎల్) ఏకంగా 126.08 ఎకరాలుగా స్పష్టంగా నమోదై ఉంది.కానీ, క్షేత్ర స్థాయి పరిస్థితులు, తాజా ఉపగ్రహ చిత్రాలు తీవ్రమైన వాస్తవాన్ని కళ్లకు కడుతున్నాయి. కాకతీయులు నిర్మించిన ఈ భారీ జలాశయం ఇప్పుడు కరువు వల్ల కాదు, రియల్ ఎస్టేట్ మాఫియా పన్నిన పక్కా వ్యూహం వల్ల ఎండిపోతోంది. చారిత్రక జలాశయాన్ని వ్యాపార సముదాయాలుగా మార్చేందుకు ఓ కృత్రిమ విధ్వంసం నిరంతరాయంగా కొనసాగుతోంది.రూ. 15 కోట్ల ఎస్టీపీ: వృథా అవుతున్న ప్రజాధనంఈ చెరువును పునరుద్ధరించి 'సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్' గా మారుస్తామంటూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఏకంగా రూ. 15 కోట్ల ప్రజాధనంతో 5 ఎం ఎల్ డి సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించింది.ఈ ఎస్టీపీ నడవడానికి నెలకు దాదాపు 97,500 యూనిట్ల విద్యుత్ ఖర్చవుతోంది. కరెంటు బిల్లులు, రసాయనాలు, సిబ్బంది జీతాలు అన్నీ కలుపుకుంటే కేవలం ఈ నీటిని శుద్ధి చేసి చెరువులోకి పంపించడానికి ప్రభుత్వం నెలకు రూ. 8.5 లక్షలు వెచ్చిస్తోంది. ఇంత భారీ స్థాయిలో శుద్ధి చేసిన నీరు చెరువులోకి వస్తున్నా.. చెరువు మాత్రం అనుమానాస్పదంగా ఎండిపోయి కనిపిస్తోంది.

**మాఫియా పక్కా స్కెచ్ తో ప్రభుత్వ ఆస్తుల విధ్వంసం**

చెరువు నిండా నీళ్లుంటే అందులో మట్టి పోసి ఆక్రమించడం చట్టపరంగా, భౌతికంగా కష్టం. అందుకే కబ్జాదారులు పక్కా స్కెచ్ తో నేరుగా ప్రభుత్వ ఆస్తులనే లక్ష్యంగా చేసుకున్నారు. రాత్రికి రాత్రే గుర్తుతెలియని వ్యక్తులు చేస్తున్న విధ్వంసం ఇది.మత్తడికి గండి కొట్టడం నీరు నిల్వ ఉండకుండా చెరువు మత్తడి కట్టలను ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారుల ఆధీనంలో ఉండాల్సిన భారీ ఇనుప తూము వాల్వులను రాత్రి వేళల్లో అక్రమంగా తెరిచి ఉంచుతున్నారు.దీని ఫలితంగా, రూ. 15 కోట్ల ఎస్టీపీ రోజూ శుద్ధి చేస్తున్న లక్షలాది లీటర్ల నీరు చెరువులో నిలవకుండా నేరుగా దిగువన ఉన్న నాలాలోకి వరదలా పోతోంది. ఈ ఉధృతికి దిగువన ఉన్న రైతుల వ్యవసాయ భూములు ముంపునకు గురవుతున్నాయి. మరోవైపు, చెరువు ఎండిపోగానే కబ్జాదారులు జేసీబీల తో మట్టిని తెచ్చిపోస్తూ 126 ఎకరాల కాకతీయుల చెరువును కాంక్రీట్ జంగిల్ గా మార్చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం - నాయకుల మౌనంఉర్సు చెరువు ఆక్రమణలో అత్యంత ఆందోళనకరమైన విషయం.మున్సిపల్ , ఇరిగేషన్, రెవెన్యూ విభాగాలు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ సర్వే నెం. 304లో జరుగుతున్న బహిరంగ విధ్వంసాన్ని చూసీచూడనట్లు వదిలేశారు. ప్రతి నెలా రూ. 8.5 లక్షల ప్రజాధనం వృథా అవుతున్నా, పబ్లిక్ ప్రాపర్టీ ధ్వంసం అవుతున్నా.. స్థానిక పోలీసులు గానీ, టౌన్ ప్లానింగ్ అధికారులు గానీ తూములకు తాళాలు వేయడంలో, నిందితులను అరెస్టు చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నట్టు తెలుస్తుంది.ఉర్సు చెరువును ధ్వంసం చేయడం కేవలం భూవివాదం మాత్రమే కాదు.. అది వరంగల్ నగర పర్యావరణ సమతుల్యతను దెబ్బతీయడమే. భూమాఫియా కాకతీయుల నాటి గొలుసుకట్టు వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తోంది.నగర పౌరులు, పర్యావరణవేత్తలు ఇప్పుడు నేరుగా జిల్లా కలెక్టర్ తక్షణ జోక్యాన్ని డిమాండ్ చేస్తున్నారు.

ధ్వంసమైన మత్తడిని వెంటనే మరమ్మతు చేసి, తూమును శాశ్వతంగా మూసివేయాలి.రాత్రి వేళల్లో ఈ ఆస్తుల ధ్వంసం జరగకుండా ఎస్టీపీ వద్ద పోలీసు భద్రత ఏర్పాటు చేయాలి.వృథా అయిన రూ. 15 కోట్ల ఎస్టీపీ నిధులపై ఉన్నతస్థాయి విజిలెన్స్ విచారణ జరిపించాలి.భూభారతి రికార్డుల ఆధారంగా 126.08 ఎకరాల (సర్వే నెం. 304) ఎఫ్.టి.ఎల్ పరిధిలోని ఆక్రమణలన్నింటినీ తక్షణమే తొలగించాలి.వెయ్యేళ్లు నిలబడాలన్న సంకల్పంతో కాకతీయులు వరంగల్ లో చెరువులు తవ్వించారు. కానీ, భూమాఫియా వాటిని పదేళ్లలోపే మ్యాప్ లో లేకుండా చేస్తోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఉర్సు రంగసముద్రాన్ని కాపాడకపోతే.. 800 ఏళ్ల కాకతీయుల వారసత్వం కాంక్రీట్ భవనాల కింద సమాధి కావడం, భవిష్యత్తులో వరంగల్ నగరం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోవడం ఖాయం.

## మక్కల ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**టేకుమట్ల ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మక్కల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణలో తరుగు పేరిట రైతులను ఇబ్బంది పెట్టవద్దని, నిబంధనల ప్రకారం పారదర్శకంగా కొనుగోళ్లు జరపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. త్వరితగతిన చెల్లింపులు: కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన నగదును వీలైనంత త్వరగా రైతుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి అన్ని గ్రామాల సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 03 (జనం సాక్షి) :** పేద ప్రజల సొంత ఇంటి కలను నిజం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని గ్రామ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కొత్తపల్లి గ్రామానికి చెందిన సట్ల వీరస్వామి,వరమ్మ దంపతుల ఇందిరమ్మ ఇంటిని ఘనంగా ప్రారంభించారు. ఎనిమిదో వార్డులో తొలి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం కావడం పట్ల వార్డు సభ్యుడు నడిగోటి నరేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సట్ల వీరస్వామి,వరమ్మ దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సాయి నగర్ గ్రామ సర్పంచ్ మేకల వెంకన్నతో పాటు పత్తిపాక కొమురెల్లి,శిఖ ప్రభాకర్,బాబు, సురేష్,ప్రశాంత్, ఐలయ్య,సదానందం, వీరన్న,నరేష్,రాజేష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సర్వీసు ప్రారంభం

**టేకుమట్ల ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించడమే ధ్యేయంగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు టేకుమట్ల మండల కేంద్రంలో ఆర్టీసీ టేకుమట్ల టు పరకాల బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, రైతులు సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారి విన్నపం మేరకు ఈ బస్సు సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి అన్ని గ్రామాల సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిద్రలో ఎంపీడీఓ కార్యాలయం



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 03(జనం సాక్షి) :** మండలంలో ప్రజాపాలన–ప్రగతి నివేదిక కార్యక్రమాలు ప్రజల సమస్యల పరిష్కారానికి కాకుండా ప్రచార కార్యక్రమాలుగా మారిపోయాయని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియలో ఆలస్యం లబ్ధిదారుల మార్పిడి విషయంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ లబ్ధిదారులపై స్పష్టత లేకపోవడం పెన్షన్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడం ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు.

## మంత్రి సురేఖకు వినతి పత్రం



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 03 (జనం సాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 40వ డివిజన్ తోట పోచమ్మ దేవాలయం అభివృద్ధి కొరకు దేవాలయం చుట్టూ ప్రాకారం ,కూర్చోడానికి, సిసి రోడ్డు కొరకు సుమారు 15 లక్షల వ్యయం తో కూడిన పనుల కోసం దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ రూ .15 లక్షలు శాంక్షన్ చేస్తానని చెప్పినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం యుగంధర్, స్థానిక , డివిజన్ అధ్యక్షులు అత్తర్, దేవలయ పూజారి కనుకుంట్ల భరత్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 3, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గంలో శుక్రవారం క్రైస్తవుల సోదరులు భక్తి శ్రద్దలతో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ తర్వాత అత్యంత పవిత్రమైన, ఆధ్యాత్మిక చింతనకు ప్రాధాన్యత కలిగిన రోజు గుడ్ ఫ్రైడే. లోక రక్షకుడిగా భావించే యేసుక్రీస్తు మానవాళి పాపాల కోసం తన ప్రాణాలనే అర్పించిన రోజును గుర్తు చేసుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారు. నియోజకవర్గ వ్యాప్త చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బెల్లంపల్లి పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో ప్రెసిబిటర్ ఇంచార్జి



రెవరెండ్ అశోక్, క్రైస్తవులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో రేకుల ఇల్లు దగ్ధం

**చెన్నారావుపేట, ఏప్రిల్ 3 ( జనం సాక్షి):** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో రేకుల ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని బోజేర్వు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన దొనికి వెంకన్న రేకుల ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. రేకుల ఇంట్లో నిలువ ఉంచిన 10 మిర్చి బస్తాలు, పత్తి బస్తాలు, తినడానికి నిల్వ ఉంచుకున్న ధాన్యం సుమారు రూ. 1 లక్ష రూపాయల విలువైన టేకు కర్ర,



దుస్తులు ఇతర గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. బాధితుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ కుసుమ సతీష్ ప్రభుత్వాన్ని కోరాడు.

## విద్యుద్ఘాంతో మహిళ మృతి

**నడికూడ, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** నడికుడ మండలం వరికోలు గ్రామంలో విద్యుత్ షాక్ తో సనుగోజు వనమాల వయస్సు 46 మృతి చెందడం జరిగింది గ్రామస్తుల వివరాల ప్రకారం వనమాల ఇంటి వద్దనే పిండి గిర్ని నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉండేది పిండి ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురి కావడం జరిగిందని గ్రామస్తులు వెల్లడించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు



మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపడుతున్నట్లు వెల్లడించారు

## తెలంగాణ సాయుధ పోరాట వీరుడు 'దొడ్డి కొమురయ్య'

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**

**మంచిర్యాల, ఏప్రిల్ 3(జనంసాక్షి):** నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరా జుల దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.